నవతెలంగాణ
మహబూబ్‌నగర్
ఆదివారం మార్చి 17, 2024 www.navatelangana.com

నేడు 'గద్దెనెక్కినంక' పుస్తకావిష్కరణ సభ

నవతెలంగాణ- మహబూబ్ నగర్

పాలమూరు జిల్లాకు చెందిన యువకవి కె.పి.లక్ష్మీనరసింహ రచించిన " గద్దెనెక్కినంక" పుస్తకావిష్కరణ సభను ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని లుంబిని పాఠశాలలో నిర్వహించనున్నట్లు పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. పాలమూరు సాహితి, పాలమూరు యువకవుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, ఆవిష్కర్తగా ప్రముఖ కవి వల్లభాపురం జనార్దన్, విశిష్ట అతిథులుగా ప్రముఖ విద్యావేత్త కె.లక్ష్మణ్ గౌడ్, ప్రముఖ కవి పరిమళ్, ఆత్మీయ అతిథిగా భూత్పూర్ సి.ఐ రామకృష్ణ, పుస్తక స్వీకర్త, జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కెం జనార్దన్ లు విచ్చేస్తారని తెలిపారు. సభకు భీంపల్లి శ్రీకాంత్ అధ్యక్షత వహిస్తారని, పుస్తక సమీక్షను ప్రముఖ కవయిత్రి విఠలాపురం పుష్పలత చేస్తారని ఆయన తెలిపారు. సభా కార్యక్రమాన్ని ప్రముఖ యువకవులు బోల యాదయ్య, పొన్నగంటి ప్రభాకర్ సమన్వయం చేస్తారన్నారు. కావున ఈ కార్యక్రమానికి జిల్లాలోని కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

పౌష్టిక ఆహారంతోనే తల్లి బిడ్డలు ఆరోగ్యం



నవతెలంగాణ మిడ్జిల్

బాలింతలు గర్భవతులు పౌష్టిక ఆహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని అంగన్వాడీ సూపర్వైజర్ కల్పన అంగన్వాడీ టీచర్ రాణి అన్నారు. పౌష్టిక ఆహారం కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని మసుగుండ్లపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారం పై బాలింతలకు, గర్భవతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, మొలకెత్తిన విత్తనాలు, ఆకు కూరలు, పప్పు ధాన్యాలు, తీసుకుంటే, పిల్లలు కళ్ళ ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

వీగిపోయిన అవిశ్వాస తీర్మానం



నవతెలంగాణ - బాలానగర్

మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ ఉమ్మడి మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో12 మంది డైరెక్టర్లు ఉన్నారు.గతంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏకగ్రీవంగా డైరెక్టర్లు ఎన్నికైతే ప్రభాకర్ రెడ్డికి డీసీఎంఎస్ చైర్మన్ పదవి వస్తుందని తెలిపారు. చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి పై ఫిబ్రవరి 21న అవిశ్వాస తీర్మానం చేసి సహకారం సొసైటీకి అధికారులకు అందజేశారు. శనివారం అవిశ్వాస తీర్మానంపై చర్చ జరగాల్సిందేనని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిన ఐదుగురు డైరెక్టర్లు ఇప్పటివరకు అజ్ఞాతవాసంలో ఉన్నారు. శనివారం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో తీర్మానం ప్రవేశపెట్టేది ఉండగా అవిశ్వాస తీర్మానానికి రావడంలేదని తీర్మానం విరమించుకున్నట్లు నోటీసు బోర్డు పైన నోటీసులు అంటించారు. దీంతో అవిశ్వాస తీర్మానం వీగిపోయినట్లు తెలిసింది.

అన్నపూర్ణ క్యాంటిన్‌కు షెడ్డు నిర్మాణం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా నిర్వహిస్తున్న ఐదు రూపాయల భోజన పథకం ద్వారా నిర్వహిస్తున్న అన్నపూర్ణ క్యాంటిన్ నిర్వాహణకు షెడ్డు లేదు. అటు నిర్వాహకులకు మరియు భోజనం తినే వారు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రెస్ మిత్రుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ తో కలిసి శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా అన్నపూర్ణ క్యాంటిన్ నిర్వాహకులను వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఐదు రూపాయల భోజనాన్ని పేదలు మధ్యతరగతి ప్రజలు ప్రతి రోజు ఐదు వందల మంది వరకు తింటారని నిర్వాహకులు ఎమ్మెల్యేకి తెలిపారు. షెడ్డులేకపోవడంతో చాలా ఇబ్బందికి గురి అవుతున్నాం అని, రోడ్డు ప్రక్కన ఎలాంటి షెడ్ లేకుండా ఎండకు చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఎదుర్కొంటున్న విషయాన్ని వారు ఎమ్మెల్యే దృష్టి కి తీసుకొని పోయారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే షెడ్ నిర్మాణం వెంటనే చేపట్టి అన్నపూర్ణ క్యాంటిన్ నిర్వాహణకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా సాఫీగా అన్నపూర్ణ క్యాంటిన్ నిర్వహించుటకు షెడ్ నిర్మాణం పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ గారిని ఎమ్మెల్యే గారు ఆదేశించారు. ఎండాకాలం కాబట్టి ఐదు వందల గ్లాసుల మజ్జిగ ను మున్సిపల్ నిధుల నుంచి నిర్వాహకులకు అందించాలని చైర్మన్‌కి ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కౌన్సిలర్ బాషా, అంజద్ పాల్గొన్నారు.

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

- ఆలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు గడ్డపాటి విజయరాజు



మహబూబ్ నగర్ : దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని ఆలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు గడ్డపాటి విజయరాజు అన్నారు. జిల్లా కేంద్రంలో కెమిస్ట్ డ్రగిస్ట్‌భవన్ లో ఆలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్ జిల్లాస్థాయి కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గడ్డపాటి విజయరాజు మాట్లాడుతూ దళితులు క్రైస్తవం స్వీకరించినప్పుడు వారికి ఎస్సీ హోదా దక్కడం లేదన్నారు. దళితులకు ఎస్సీ హోదా కల్పించాలన్నారు. దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని రూపుదాల్చి మా హక్కును సాధించుకుంటామన్నారు. అందు కోసం రాజకీయ నాయకులను కలిసి చట్టం రూపొందించాలని కోరుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.జిల్లా అధ్యక్షుడిగా డీఆర్. శామ్యూల్ ప్రభాకర్, ఉపాధ్యక్షుడిగా ఎస్.రాబర్ట్ వెస్లీ, ప్రధాన కార్యదర్శిగా కె. విజయ భాస్కర్, కోశాధికారిగా ఎం.విద్యాసాగర్, సంయుక్త కార్యదర్శిగా జీవన్ కుమార్, ఈసీ సభ్యులుగా దత్తు, రెవరెండ్ వంశీధర్, మీడియా ఇంచార్జీగా ఎ.శ్రీధర్‌ను ఎన్నుకున్నారు.

పదేళ్లలోనే ఎంతో ప్రగతి సాధించాం

- మెజార్టీ స్థానాలు ఇవ్వండి అభివృద్ధికి మోడీ గ్యారెంటీ
- అవినీతిలో పోటీపడుతున్న బీఆర్‌ఎస్ ,కాంగ్రెస్
- సామాజిక న్యాయం మోడీ విధానం
- ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నాం
- విజయ సంకల్ప సభలో భారత ప్రధాని నరేంద్ర మోడీ



నవతెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

దశాబ్దాలు గడిచిన దేశంలో గరీబీ హటావో నినాదాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని, గడచిన పదేళ్లలోనే తమ నేతృత్వంలోని భాజాపా ప్రభుత్వం ఎంతో ప్రగతి సాధించిందని భారత ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఇప్పటికే 25 కోట్ల మంది భారతీయులు దారిద్రం నుండి బయటపడ్డారని ఆయన అన్నారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా సమీపంలో జరిగిన బిజెపి విజయ సంకల్పయాత్ర ఆ పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అధ్యక్షతన జరిగింది. దేశంలో, రాష్ట్రంలో బిజెపికి మెజార్టీ స్థానాలు గెలిపిస్తే ఆయా రాష్ట్రాల అభివృద్ధికి నరేంద్ర మోడీ గ్యారెంటీగా ఉంటాడని ఆయన అన్నారు.. దేశంలో మతతత్వ శక్తులు ఏకమై అల్లర్లు సృష్టించడానికి విఫల యత్నాలు చేస్తున్నాయని వాటిని పసిగట్టి శిక్షించాల్సిన అవసరం భారతీయులైన మనందరిపై ఉందన్నారు. అవినీతిపరులు ఎంతటి వారైనా వారిని వదిలిపెట్టే ముచ్చటే లేదని హెచ్చరించారు. దేశంలోఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీలతోపాటు ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణ పేదలకు సైతం రిజర్వేషన్లు కల్పించి సామాజిక న్యాయానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దళితుల పట్ల కాంగ్రెస్ నాయకులకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో యాదాద్రిలో ఉపముఖ్యమంత్రి కి జరిగిన ఘటనే ఇందుకు నిదర్శనం అన్నారు. తెలంగాణ ప్రజలు ఆశలు ఆకాంక్షలు నెరవేర్చాలంటే త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిపించి ఇవ్వాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఎలా ఎండగట్టారో దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని ప్రజలే నామరూపాలు లేకుండా చేయాలని పిలుపునిచ్చారు. ఈ దేశ వాసులైన 140 కోట్ల ప్రజల కోసం 24 గంటలు శ్రమిస్తూ దేశ ఆర్థిక పరిస్థితిని ఐదో స్థానంలో నిలబెట్టామని ఆయన అన్నారు. 25 సంవత్సరాల నుండి ప్రజల కోసం పనిచేస్తున్న నాకు 140 కోట్ల కుటుంబ సభ్యులు ఉన్నారని అన్నారు. ప్రజాస్వామికంగా ఉన్న 370 ఆర్టికల్ రద్దుతో పాటు దేశంలో 90 శాతం ప్రజలు నమ్మే రామమందిరాన్ని నిర్మించి దైవభక్తిని చాటుకున్నామని గుర్తు చేశారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా 80 లక్షల మందికి వైద్య సేవలు అందించామని ఈ సందర్భంగా తెలిపారు. కోటి యాభై లక్షల మందికి ఆరోగ్య బీమా వర్తింపజేశామన్నారు.67 లక్షల మహిళల కు ముద్ర పథకం ద్వారా ఆర్థిక సహాయం అందజేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోగా పథకాలను అడ్డుకోవడం చూస్తుంటే ప్రజల అభివృద్ధి పట్ల వారికి చిత్తశుద్ధి లేదని మనకు అర్థమవుతుందని అన్నారు. దళిత బంధు పథకం ద్వారా ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నంలో ఉన్నారని ఆయన విరుచుకుపడ్డారు. చౌకీదారుగా పనిచేస్తున్న నాకు ఈ దేశ ప్రధానిగా మూడోసారి పని చేసే అవకాశం కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎంపీ కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కట్టా సుధాకర్ రెడ్డి, బంగారు శృతి, తల్లోజు ఆచారి ఎంపీ రాములు, బీజేపీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు, నాగర్ కర్నూల్ నియోజకవర్గం ఇంచార్జి దిలీప్, నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి భరత్ ప్రసాద్, మహబూబ్‌నగర్ అభ్యర్థి డీకే అరుణ, నల్గొండ అభ్యర్థి సైదిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్‌వి ఎస్ఎస్ ప్రభాకర్ , జక్కా రఘునందన్ రెడ్డి పాల్గొన్నారు.



ప్రపంచ కొదమ సింహం మోడీ

- టి ఆచారి బీజేపీ రాష్ట్ర నాయకులు

ప్రపంచ దేశ పటంలో భారతను అగ్రస్థానంలో నిలబెట్టిన మోడీ ప్రపంచ కొదమ సింహం. అగ్రదేశాలు సైతం మోడీతో సమాలోచనలు నిర్వహిస్తున్నారు. పేదలను రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఉద్ధరించడంలో ప్రధాని కీలక పాత్ర పోషిస్తున్నాడు. మూడోసారి ప్రధాని కావడానికి మోడీకి మనం బలం ఇవ్వాలి. అందుకే తెలంగాణలో డబల్ డీజీటల్ సంఖ్యలో ఎంపీ స్థానాలు గెలిపించి మోడీకి కానుకగా ఇవ్వాలని ఆయన పిలుపు నిచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏమో కానీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ముందు పాడి రైతులకు బిల్లులు చెల్లించేందుకు కృషి చేయాలి.

ప్రపంచానికే విశ్వనేత నరేంద్ర మోడీ

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి

ప్రపంచ విశ్వనేత విశ్వ గురుగా పేరుందిన నరేంద్ర మోడీ భారత ప్రధాని కావడం మన అందరి అదృష్టంగా భావించవచ్చు. శాంతి స్వరూపం సంక్షేమ పథకాల అమలు ప్రపంచ దేశాలతో స్నేహభావం సంస్కృతి సాంప్రదాయాలను కాపాడండి విధులు నిర్వహించడంలో మోడీకి మోడీ ఏ సాటి. కుటుంబ ఏలుబడిలో సాగిన పాలన ఇప్పుడిప్పుడే నియంత పాలన నుంచి బయటకు వచ్చింది.మద్యం వ్యాపారం చేసి వేల కోట్లు మనీ లాండరింగ్ కు పాల్పడి ఈడి విచారణలో నిందితురాలిగా నిలబడి జైలుకు వెళితే బీజేపీని నిందించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. నల్లగొండ మల్కాజిగిరి, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ పార్లమెంటు అభ్యర్థు లను అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి.

అయోధ్యను నిర్మించిన నిర్మించిన ప్రధాని మోడీ



- భరత్ ప్రసాద్ ,ఎంపీ అభ్యర్థి ,నాగర్ కర్నూల్

వెయ్యిళ్లపాటు రామ్ మందిర నిర్మాణం కోసం చేయని పోరాటం లేదు. భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మోడీ రామ మందిర నిర్మాణమే లక్ష్యంగా కృషి చేశారు.దేశంలోని మెజార్టీ హిందువుల అభిప్రాయాలను గౌరవించాలి. నాకు నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థిగా అవకాశం ఇచ్చారు. మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించ వలసినదిగా కోరుతున్నాను.

మోడీ మళ్లీ ప్రధాని కావాలి



- మహబూబ్‌నగర్ పార్లమెంటు అభ్యర్థి డీకే అరుణ

భారతదేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ మూడోసారి గెలవాలి. మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత భారతదేశ ఆర్థిక పరిస్థితి జననీయంగా మెరుగు పడింది. కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలు చేసి రాష్ట్రంలో అధికారం చేపట్టింది. ఇచ్చిన మాటలను నిలబెట్టుకోలేక చతికిలబడింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరో చెప్పలేని దుస్థితిలో ఆ జాతీయ పార్టీ ఉందని గుర్తు చేశారు. ప్రజలకు సేవ చేసి గెలువలేక మోడీ బీజేపీపై ఉంది.వికసత్ భారత్ సంకల్ప్ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న మోడీకి తెలంగాణ ప్రజలు అత్యధిక సీట్లు గెలిపించి కానుకగా ఇవ్వాలి.

మాటలు చెప్పే ప్రభుత్వం కాదు చేతల్లో చూపిస్తున్నాం : ఎమ్మెల్యే



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చి 100 రోజులలో ఇచ్చిన హామీలు నెరవేర్చి మాటలు చెప్పే ప్రభుత్వం కాదని చేతల్లో చూపిస్తున్నామని మహబూబ్‌నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వం ఏర్పడి వందరోజుల సందర్భంగా పత్రిక విలేకరులతో ముచ్చటించారు. నిజాయితీగా ప్రజలకు సేవ చేయాలన్నదే నా లక్ష్యం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ అన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. నన్ను గెలిపించిన నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేందుకు ప్రతి క్షణం కృషి చేస్తానని ఆయన చెప్పారు.ప్రజా సమస్యలు ఏవి ఉన్నా వాటిని నా దృష్టి కి తీసుకొని వేస్తే వాటిని వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని ఆయన చెప్పారు. గృహలక్ష్మి పథకం కింద 200 యూనిట్ల లోపు వచ్చే వారికి ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత జీరో బిల్లు వస్తుందని, ఎవరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, గృహజ్యోతి పథకానికి మహబూబ్ నగర్ లో 10 వేల మంది, హన్వాడ లో 7 వేల మంది, మహబూబ్ నగర్ మున్సిపల్ పరిధిలో 14662 మంది కి గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లు వస్తుందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పాలమూరు విశ్వవిద్యాలయానికి రూసా నిధులు కింద 100 కోట్ల రూపాయలు తీసుకురావడం జరిగింది అని, గతంలో మన మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా సుమారు 10 వేల మంది విద్యార్థులు ఇంజనీ రింగ్ మరియు లా విద్య అభ్యసించేందుకు తరలి పోతున్నారని, కానీ, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, విద్యాశాఖ కార్యదర్శిని మహబూబ్ నగర్‌లో లా కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల, ఆవశ్యకత గురించి వివరించారు. మహబూబ్ నగర్ జిల్లా విద్యార్థులకు అందుబాటులో ఇంజనీరింగ్ మరియు లా కళాశాల ను పాలమూరు విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేయుటకు ఒప్పించామన్నారు. మహబూబ్ నగర్ జిల్లా ను కేవలం ఒక విద్యలో నే కాకుండా, స్కిల్ డెవలప్మెంట్ లో కూడా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో 20 కోట్ల రూపాయల తో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభిస్తున్నట్లు తెలియజేసారు. వృత్తి మరియు సాంకేతిక విద్య అభివృద్ధికి రెండు ఐటిఐ కళాశాల లకు 7.7 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు ఆయన చెప్పారు. అమృత్ పథకం కింద మహ బూబ్ నగర్ జిల్లాలో 216 కోట్ల తో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని పూర్తి చేయుటకు కేంద్ర ప్రభుత్వ నిధులు 70శాతం, రాష్ట్ర ప్రభుత్వ నిధులు 30శాతం తో పూర్తి చేస్తాం అని ఆయన తెలిపారు. ఉర్దూ ఘర్ ఐదు అంతస్థుల భవన నిర్మాణం చేయుట కోసం 15 కోట్లు, షాదిఖాన 25 కోట్లు ఆలాగే మౌలాలి గుట్ట దగ్గర అన్ని మతాల వారికి సంబం ధించిన స్మశాన వాటికల కోసం ఐదు ఎకరాల భూమిని కేటాయిస్తున్నట్లు ఆయన చెప్పారు. పాలమూరు విశ్వవిద్యాలయం దగ్గర 33/11 సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తూ నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి చేస్తాం అని ఆయన చెప్పారు.ప్రతి రూపాయి ఉపయోగపడితే రూపాయి విలువ పెరుగుతుంది అని ఆయన చెప్పారు.కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సిజె బెనహర్, సాదుతుల్లా తదితరులు పాల్గొన్నారు.

కవిత అరెస్టుపై బీఆర్‌ఎస్ నాయకుల నిరసన





మహబూబ్ నగర్ : ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుపై బీఆర్ఎస్ నాయకులు శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమం లో హన్వాడ ఎంపీపీ బాలరాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, మాజీ వైస్ చైర్మన్ గణేష్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, కౌన్సిలర్లు లు రవికిషన్ రెడ్డి, అనంతరెడ్డి, సీనియర్ నాయకులు గిరిధర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నవకాంత్, అనంత రెడ్డి, ఇబ్రహీం, జహంగీర్, పాల సతీష్, రవికుమార్, ప్రతాప్ నాయక్ ,ఆకుల శివ, చిట్యాల సుధాకర్, భారత జాగృతి సంస్థ జిల్లా కన్వీనర్ డా. వెంకట్రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సుప్రీం కోర్టులో ఈడీ చెప్పిన దానికి భిన్నంగా వ్యవహరిం చిందని చెప్పారు. ఎన్నికల ముందు కావాలనే కవితను అరెస్టు చేయించారని పేర్కొన్నారు.కేవలం ఎన్నికలలో లబ్దిపొందడానికి బీజేపీ, కాంగ్రెస్ ప్రత్నిస్తున్నయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ, రేవంత్ కుట్రలకు భయపడేది లేదని స్పష్టం చేశారు. ప్రతి పక్షాలను అణచి వేసేందుకు కేంద్రంలోని బీజేపీ సర్కారు ఈడిని వినియో గిస్తుందని ఆరోపించారు.

జడ్చర్ల : ఢిల్లీ మద్యం కేసులో ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు నిన్న సాయంత్రం అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అందుకుగాను బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల తో కలిసి ధర్నానిర్వహించారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కౌన్సిలర్లులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మూల్యాంకనం జాగ్రత్తగా నిర్వహించాలి : డీఐఈఓ



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఇంటర్మీడియట్ స్పాట్ వ్యాల్యువేషన్ క్యాంపులో మూల్యాంకనం తగు జాగ్రత్తలతో నిర్వహించాలని క్యాంప్ అధికారి మరియు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. శనివారం మొదటి స్పెల్ సంబంధించిన 6 సబ్జెక్టుల మూల్యాం కనం ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా సిబ్బందికి ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహి ంచారు.ఈ సందర్భంగా క్యాంపు అధికారి మాట్లా డుతూ సిబ్బంది క్యాంపు వేళలను ఖచ్చితంగా పాటించాలని ఉదయం 10 గం. నుండి సాయంత్రం 5 గం. ల వరకు ఖచ్చితంగా సమయ పాలన పాటించాలి. సెల్‌ఫోన్లను చీఫ్ ఎగ్జామినర్ల వద్ద ఉంచాలన్నారు. ఉదయం 15 పేపర్లు, మధ్యాహ్నం 15 పేపర్లు మదింపు చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.అనధికార వ్యక్తులు క్యాం పులో తిరగరాదని, సిబ్బంది అందరూ తప్పని సరిగా ఐడెంటిటీ కార్డులు ధరించాలని సూచి ంచారు. మూల్యాంకనంలో మార్కుల నమోదు, టోటలింగ్, బబ్లింగ్ తదితర అంశాల్లో చీఫ్ ఎగ్జా మినర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన ఐదు జిల్లాల ప్రిన్సిపాళ్ల, జూనియర్ లెక్చరర్లు ఈ మూల్యాంకనంలో పాల్గొన్నారు. మొదటి స్పెల్ లో భాగంగా సంస్కృతం, తెలుగు,హిందీ, ఇంగ్లీష్, మ్యాథ్స్, సివిక్స్ ఆరు సబ్జెక్టుల అధ్యాపకులు పాల్గొన్నారు. సబ్జెక్టుల వారీగా మూల్యాంకన సిబ్బంది వివరాలను తెలియజేస్తూ, తెలుగులో - 114, హిందీలో -20, ఇంగ్లీష్ లో -118, సివిక్స్ లో -59, మ్యాథ్స్ లో -105 మొత్తం- 416 మంది మూల్యాంకన సిబ్బంది రిపోర్టు చేశారు. ఆదివారం నుంచి మరింత మంది స్క్రూటినైజర్లు, ఎగ్జామినర్లు జాయిన్ అవు తారని తెలిపారు.ఆయా జిల్లాల్లో మూల్యాంకన సిబ్బందిని తప్పక రిలీవ్ చేసేలా జిల్లా అధికారులు కళాశాలలకు తగు ఆదేశాలు జారీ చేయాలని, బోర్డు ద్వారా నియా మకం అయి, రిలీవ్ చేయని కళాశా లలకు నోటీస్ లు జారీ చేసి పెనాల్టీలు విధించడం జరుగు తుందన్నారు. ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాళ్లు అధ్యాపకులను సకాలంలో మూల్యాంకన కేంద్రానికి పంపించాలని సూచించారు. మూల్యాంకన సమావేశంలో చీఫ్ కోడింగ్ అధికారి రాజేశ్వర్ రావు, ఏసీఓ (జనరల్) భగవంతచారి, ఏసీఓ(జనరల్-2) ప్రసన్నరాణి, డీఈసీ ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వర్ రావులు పలు కీలకమైన సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో మూల్యాంకన సిబ్బంది కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కిష్టమ్మ అంతిమయాత్రలో ఎమ్మెల్యే హాజరు

నవతెలంగాణ - ఆత్మకూరు

అమరచింత మండల కేంద్రంలో ఆత్మకూరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగభూషణం తల్లి కిష్టమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వారి కుటుంబాన్ని సందర్శించి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అనంతరం అంతిమ యాత్రలో హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్, అమరచింత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్‌రెడ్డి ,పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, నియోజకవర్గ యువజన నాయకులు తులసిరాజు, అమరచింత కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బాధితురాలిని ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని కత్తిపల్లి గ్రామంలో బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న రాజు సరోజిని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వారి కుటుంబానికి సందర్శించి సరోజిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి కే. నాగరాజుగౌడ్, ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు ,మాజీ అధ్యక్షులు రహమతుల్లా, నియోజకవర్గ నాయకులు తులసిరాజు, కతే పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కవిత అక్రమ అరెస్టుకు బీఆర్ఎస్ నిరసన



నవతెలంగాణ- వనపర్తి రూరల్

ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పలుస రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఈ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ను బలపరచాలని కుట్రలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుట్ర పన్ని కవిత ను అరెస్టు చేశారన్నారు. సుప్రీంకోర్టులో కేసు విచారణ ఉన్న భేఖా తర్ చేస్తూ అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒక మహిళ అని చూడకుండా కోర్టుకు వెళ్లే అవకాశం ఇవ్వకుండా అరెస్టు చేయడం తగదని వెంటనే కవితను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పుట్టపాకల మహేష్ నాగన్న యాదవ్, బండారు కృష్ణ ,కంచరవి, నాయకులు తిరుమల్ శరవంద ,స్టార్ రహీం, ప్రేమ్‌నాథ్‌రెడ్డి ,అరుణ్ యాదవ్, దేవర్ల నరసింహ ,సయ్యద్ ,జమీల్, ఎం బాలు నాయుడు ,జోహర్ చిట్యాల రాము, మహేశ్వరరెడ్డి, కోఆప్షన్ ఇమ్రాన్, కవిత, సాయిలీల తదితరులు పాల్గొన్నారు

షెడ్యూల్ కులాల అభివృద్ధిపై సమీక్ష

నవతెలంగాణ- వనపర్తి రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు పారదర్శకంగా అందించే విధంగా చూడాలని జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యురాలు కాత్రావత్ లక్ష్మి అన్నారు. శనివారం జిల్లా కార్యాలయం జెడ్పీటీసీ ఈఒ ఛాంబర్‌లో ఆరవ స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పానగల్ జెడ్పీటీసీ కే లక్ష్మి అధ్యక్షత వహించామన్నారు. ఈ సమావేశానికి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి బీసీ సంక్షేమ శాఖ గిరిజన అభివృద్ధి మైనార్టీ సంక్షేమ శాఖల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హులైన వారందరికీ అదే విధంగా చూడాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో యాదయ్య, కోఆప్షన్ సభ్యులు మునురుద్దీన్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ లో 658 కేసులు పరిష్కారం

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణ కేంద్రంలో శనివారం జూనియర్ సివిల్ న్యాయస్థానం నందు జరిగిన లోక ఆదాలత్ కార్యక్రమం ద్వారా 658 కేసులు పరిష్కారం చేశారు..వాటిలో 19 కేసులు రాజీ మార్గం ద్వారా కాగ, 120 కేసులు ఎక్సైజ్ ద్వారా 621 కేసులు పి, డ్రంక్ అండ్ డ్రైవ్ ,న్యూసెన్స్ కేసుల కింద పరిష్కరింపబడ్డాయన్నారు.కేసుల అపరాధ రుసుము ద్వారా రూ. 3లక్షల 23 వేల 450 వచ్చాయన్నారు. కార్యక్రమంలో న్యాయస్థానం జూనియర్ సివిల్ న్యాయమూర్తి ఎస్ శిరీష, లోక్ అదాలత్ న్యాయవాదులు తిప్పారెడ్డి ,జీకే రాములు, న్యాయవాదులు ముక్తేశ్వర్, వినోద్ కుమార్ ,సిబ్బంది రూప, రాని ,విద్యావతి, కోర్టు కానిస్టేబుళ్ల ,కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

పోషణ పక్వాడా వేడుకలు

నవతెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు మునిసిపల్ పరిధిలోని 8వ వార్డు పరిధిలోని అంగ్వాడీ కేంద్రములో శనివారం పోషణ పక్వాడా వేడుకలు నిర్వహించారు. మార్చి 9వ తేది నుంచి ఈ నెల 23వ తేది వరకు కొనసాగుతాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ, బాలింతలు ఆరోగ్యకరమైన పోషకాలు ఉండే ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలన్నారు. అలాగే ఆకుకూరలు, చిరుధాన్యాలు పాలు, గుడ్లు, చిన్న పిల్లలకు తినిపించి వారికి రక్తహీనత లేకుండా కాపాడాలని తల్లిదండ్రులకు వివరించారు.అలాగే అంగన్వాడి సెంటర్‌లో పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం రిటైర్డ్ టీచర్ రామచందర్ చేయించారు.కార్యక్రమంలో వార్డ్ అధికారి సునీత, టీచర్ బుసి రెడ్డి, అంగనవాడి ఉపాధ్యాయులు ఉమామహేశ్వరి,వెంకటేశ్వరమ్మ,ప్రేమలత, స్వర్ణలత, రాధా, ఆశ కార్యకర్త లు ఇందిరమ్మ, సరళ, చెన్నమ్మ, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా పార్లమెంట్ ఎన్నికలను నిర్వహించేందుకు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్

నవతెలంగాణ - వనపర్తి రూరల్

పార్లమెంట్ ఎన్నికలను వనపర్తి జిల్లాలో అత్యంత నిష్పక్షపాతంగా పారదర్శకంగా స్వేచ్ఛ వాతావరణం లో నిర్వహించేందుకు ప్రజలు ప్రజాప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ అన్నారు శనివారం జిల్లా కలెక్టర్ ఐడిఓసి రూమ్ నెంబర్ 31 లో మీడియా సెంటర్ను రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు అనంతరం ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎన్నికల సన్నద్ధతపై మీడియా ద్వారా వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారని వాటికి సంబంధించినది వివరించడం జరుగుతుందని వారన్నారు ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికలను వనపర్తి జిల్లాలో ప్రతి ఒక్కరి సహకారంతో విజయవంతంగా పూర్తి చేసుకోవడం జరిగిందని అదే విధమైనటువంటి సహకారంతో పార్లమెంట్ ఎన్నికలకు ఇవ్వాలని ఆయన కోరారు ఏప్రిల్ 18న తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ విడుదల అవుతుందని వీరికి సంబంధించిన నామినేషన్లు ఏప్రిల్ 25 వరకు స్వీకరించడం జరుగుతుందని నామినేషన్ల ఉపసంహరణ ఏప్రిల్ 29న ఉంటుందని మే 13న సోమవారం ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో 296 పోలింగ్ బూతులు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ ఎన్నికలు సజావుగా సమర్ధవంతంగా నిర్వహించేందుకు నోడల్ అధికారులు పోలీస్ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు మంచినీరు మరుగుదొడ్లు ర్యాంపులు, చక్రాల కుర్చీలు ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు ప్రతి ఒక్కరూ భయపడకుండా ధైర్యంగా తన ఓటును వినియోగించుకునే విధంగా అన్ని చర్యలు పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు కండబలం ధన బలం ప్రలోభాలు వస్తు పంపిణీ తప్పుడు వార్తల ప్రచారం వంటి వాటిని సమర్థవంతంగా అరికట్టేందకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని వారు తెలిపారు ఎన్నికల కోడ్ వనపర్తి జిల్లాలో ఇప్పటికే అమలులో ఉందని నేటి నుండి పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినందున అందుకు సంబంధించిన మోడల్ కోడ్ అమల్లోకి వస్తుందని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి రాజకీయ ప్రతిపనిధులు అధికారులు నడుచుకోవాలని వారన్నారు ఎవరైనా ఎవరైనా కోడ్ అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సమీకృత కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఎన్నికలకు సంబంధించి ప్రతి అంశాన్ని కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షించడం జరుగుతుందని ఆయన తెలిపారు ఫిర్యాదుల కొరకు 1950 టోల్ ఫ్రీ నెంబర్ తో పాటు సివిజన్ యాప్ ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ప్రజల కొరకు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజాప్రతినిధులు తమ ప్రచారానికి సంబంధించి సువిధ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని వారు తెలిపారు ఎప్పటికప్పుడు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని ఎఫ్ ఎస్ టి ఎస్ ఎస్ టి బృందాలను నియమించడం జరిగిందని ప్రతి అంశాన్ని డెగ కళ్లతో చూస్తుందని వారు తెలిపారు వనపర్తి జిల్లాలో ఇప్పటివరకు 272653 మంది ఓటర్లు ఉన్నారని ఇందులో పురుషులు 135 367 ఓటర్లు ఉన్నారని మహిళా ఓటర్లు 137282 ఉన్నారని ఇతరులు నాలుగు ఉన్నట్లు వారు తెలిపారు ఏప్రిల్ ఒకటి నాటికి 18 సంవత్సరాల వయసు పూర్తి అయినటువంటి ప్రతి యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని వారు సూచించారు నామినేషన్ చివరి తేదీ వరకు ఈ అవకాశం ఉంటుందని వారన్నారు మే 13న జరిగే పార్లమెంట్ పోలింగ్ రోజున ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎం నాగేష్ జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ప్రతి నోడల్ అధికారి తమ బృందాలను సిద్ధం చేసుకోవాలి

నవతెలంగాణ - వనపర్తి రూరల్

పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు పకడ్బందీగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ అధికారులకు ఆదేశించారు. ప్రతినోడల్ అధికారి తమ బృందాలను సిద్ధం చేసుకోవాలని ఆయన అన్నారు. శనివారం ఎన్నికల షెడ్యూల్ ప్రకటన వెలువడిన తర్వాత రాష్ట్ర ఎన్నికల ప్రధాన ఎలక్ట్రోరల్ అధికారి వికాస్ రాజ్ , డీజీపీతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికల నిర్వహణపై దిశ నిర్దేశం చేయగా జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి బాధ్యతలను వివరించారు. శనివారం నుండి ఫ్లయింగ్ స్క్వాడ్ స్టార్టికల్ సర్విలియన్స్ టీమ్లు తమ బాధ్యతలు పకడ్బందీగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. సి విజిల్ యాప్ ద్వారా లేదా ఎన్నికల కమిషన్ నుండి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. జిల్లాలో లైసెన్స్ పొందిన ఆయుధాలను స్వాధీనం చేసుకోవాలని పోలీస్ అధికారులకు ఆయన ఆదేశించారు. కొత్త వాటికి అనుమతులు ఉండవని ఇప్పటికే ఉన్న వాటిని స్వాధీనం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో నోటిఫికేషన్ విడుదల కావడానికి నెల రోజుల సమయం ఉందని ఈ లోపల అన్ని ఎన్నికల నియమాలు బాగా చదువుకొని నిబంధనలకు అనుగుణంగానే తమ విధులు నిర్వర్తించాలని ఆయన ఆదేశించారు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిన 24 గంటలు 45 గంటలు 72 గంటల్లో చేపట్టాల్సిన అన్ని చర్యలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఎక్కడైనా రాజకీయ ప్రకటనలు గోడ రాతలు ఉంటే సున్నం వేసి చెడిపేయాలన్నారు. పోస్టర్లు ఫోటోలు ఉంటే తొలగించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు బ్యాంకర్లు ప్రింటింగ్ ప్రెస్ వారికి సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి పై అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి ,అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ,అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్ ,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



భేటీ బచావో భేటీ పడవపై అవగాహన



నవతెలంగాణ- వనపర్తి రూరల్

మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం వారు భేటీ బచావో బేటి పడావో పథకం పైన తాడిపర్తి గోపాల్పేట మండలంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా మిషన్ కోఆర్డినేటర్ ఎస్ భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికల చదువు కుటుంబానికి దేశానికి అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. తల్లిదండ్రులు ఆడ మగ అనే తేడా లేకుండా ఇద్దరిని సమానంగా పెంచాలన్నారు. అమ్మాయిలకు ప్రభుత్వం మంచి పథకాల ద్వారా విద్య ఆరోగ్యం వసతి సౌకర్యాలు కల్పించి, వారు ఉన్నత శిఖరాలకు అధిరోహించడానికి వారికి అవకాశాలు ఇస్తుందని పిల్లలకు చిన్న వయసులోనే వివాహం చేయడం వల్ల శారీరక మానసిక సమస్యలు వస్తాయని 18 సంవత్సరాలు నిండిన తర్వాత వారికి వివాహం చేయాలని వారన్నారు.

చిన్నపిల్లల పైన లైంగిక వేధింపులు దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని కాబట్టి మన పిల్లలకు స్పర్శ సురక్షితం కాని స్పర్శల గురించి వారికి అవగాహన కల్పించాలన్నారు. ఎవరైనా వ్యక్తులు మన పిల్లల పట్ల అసౌకర్యంగా ప్రవర్తించిన ఎడల మన పిల్లలకు మనం బాసటగా నిలిచి ఆ వ్యక్తులకు శిక్ష పడే విధంగా చూడాలని వారన్నారు. పిల్లలు చదువుకుంటున్నారని వారికి మన మొబైల్ ఫోన్లు ఇస్తున్నామని ఆ మొబైల్ ఫోన్లో వారు ఏమి చూస్తున్నారు. నియంత్రణ బాధ్యత తల్లిదండ్రులకు ఉండాలని వారన్నారు. పిల్లలకు సమాజంలో గొప్ప స్థానాలను అధిరోహించిన వారి యొక్క జీవిత చరిత్రలను ఎప్పటికప్పుడు గుర్తు చేస్తూ ఉండాలన్నారు. వాటి ద్వారా వారిలో ఆత్మ స్థాయిలో పెరిగి లక్ష్యం దిశగా వెళ్లడానికి అవకాశం ఏర్పడుతుంద న్నారు. ఇది తల్లిదండ్రుల పైన ఎంతో ముఖ్యమైన పాత్ర వహిస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ శ్రీవాణి ,సలోమి సుమ, ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వంశీ చంద్ర రెడ్డికి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



నవతెలంగాణ -ఆత్మకూరు

వంశీ చంద్ర రెడ్డికి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మహబూబ్‌నగర్ పార్లమెంటు ఇన్‌చార్జ్ కృష్ణ చైతన్య రెడ్డి ,ఇన్చార్జి రాహుల్ అన్నారు.అమరచింత,ఆత్మకూరు మండల కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం ఆధ్వర్యంలో యువజన నాయకులతో సమావేశం నిర్వహించారు. సమా వేశానికి మక్తల్ నియోజకవర్గ నాయకులు తులసి రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వంశీ చంద్ర రెడ్డికి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో అమరచింత మండల యువజన సంఘం, ఆత్మకూరు పట్టణంలో యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE FIRST ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS PROTECTION OF WOMEN FROM DOMESTIC VIOLENCE ACT,2005 AT JOGULAMBA GADWAL DISTRICT.

D.V.C.No.1 of 2021

Between:
Smt.Manjula and Another
...Applicants/Aggrieved persons.
And
Ravi and 4 others
...Respondents.

To
Anjanama W/o Balaiah Age:27 yrs, R/o Dupally Village Madhanapuram Mandal,Wanaparthy District R-4.

Whereas the above named Appellants has filed the above DVC against you for The Petitioner herein beg to present this **IN DVC.NO.1 OF 2021 ON THE FILE OF IN THE COURT OF THE MAGISTRATE OF FIRST CLASS PROTECTOIN OF WOMEN FROM DOMESTIC VIOLENCE ACT 2005 AT GADWAL** So,you are hereby summoned to appear in this Court in person,or by a pleader duly instructed and to answer all the material questions relating to the dvc,or who shall be accompanied by some person,able to answer all such questions,on the **9th April,2024 by 10-30 A.M.**to answer the claim and fur ther you are hereby directed to file on that day a counter of efense or claim for set off counter claim and where you rely on any there on document in list be annexed to the Counter statement.Take notice that,in default of your appearance, on the day before mentioned,the suit will be heard and determined in your absence.

//By the order of the Court//
sd/-
Pujari.Sreedhar.pujari.Sreenitha. Pujari.Sreelekha.Kaviraj.Siraj Ahmed Advocates Gadwal Jogoulamba Gadwal District.
Cell No:9393322456

పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండలం లో కత్తెపల్లి గ్రామంలోని శ్రీ వీరభద్రుని సన్నిధికి శ్రీ శ్రీశైల జగద్గురు డా" చిన్న సిద్ధి రామ పండిత రమ్యని దర్శించుకుని పూజలో పాల్గొన్న మక్తల్ నియోజ కవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని స్వాముల వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. అలాగే పూజా కరెక్ట్ కరిమాలు నిర్వహించారు. కార్యక్రమంలో.. టీపీసీసీ అధికార ప్రతినిధి పీసీసీ చైర్మన్ గీతా సెల్ డిపార్టెంట్మేశం నాగరాజు గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, పి విష్ణువర్ధన్ రెడ్డి , డీసీసీ కోరు కమిటీ సభ్యులు, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి పీసీసీ క్యాంపెనింగ్ కమిటీ జాయింట్ కన్వీనర్ బంగ్లా లక్ష్మి కాంత్‌రెడ్డి ఆత్మ కూరు మండల అధ్యక్షులు" పరమేష్ , టౌన్ అధ్యక్షులు" నల్గొండ శ్రీని వాసులు" యువజన కాంగ్రెస్ మక్తల్ నియోజకవర్గం అధ్యక్షులు" తులసి రాజు యాదవ్,"మొగిలి గంగాధర్ గౌడ్ ,"ఆత్మ కూరు మాజీ మండల అధ్యక్షులు''రహమతుల్లా,''కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
ఆదివారం | మార్చి 17, 2024 | www.navatelangana.com



జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-బిజినేపల్లి

అగ్రికల్చర్ కళాశాల పాలెం నాల్గవ సంవత్సరం విద్యార్థులు గంగారంలో జాతీయ సేవా పథకం శిభిరం ఏర్పాటు చేశారు. ఈ పథకానికి ముఖ్య అతిథిగా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్, నాగర్‌కర్నూల్ దోనేపుడి చక్రపాణి హాజరయ్యారు. వారు ప్రసంగిస్తూ విద్యార్థులు అందరూ ఈ సేవా పథకంలో చక్కగా పాల్గొని గ్రామాభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ పథకానికి హాజరైన అగ్రికల్చర్ కళాశాల పాలెం అసోసియేట్ డీన్ డా.బీ.పుష్పవతి మాట్లాడుతూ ఈ సేవా పథకం వారం రోజుల పాటు కొనసాగుతుందన్నారు. ఇందులో భాగంగా ప్రతీ ఒక్క విద్యార్థి తమ వంతు సేవ ఈ గ్రామానికి అందించాలన్నారు. అదేవిధంగా గ్రామ ప్రజలందరికి వ్యవసాయంలో నూతన సాంకేతికతలో అవగాహన కల్పించాలన్నారు. అనంతరం హరితహారంలో భాగంగా అధికారులు విద్యార్థులు మొక్కలు నాటారు. తదుపరి విద్యార్థులు గ్రామంలో సర్వే చేశారు. సర్వేలో గ్రామంలో వ్యవసాయ విధానం, గ్రామంలోని ప్రజలకు కావాల్సిన సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు గ్రామంలో పరిశుభ్రత గురించి ర్యాలీ చేస్తూ, పరిశుభ్రత గురించి అవగాహన కల్పిస్తూ, గ్రామ శుభ్రతలో పాల్గొన్నారు. ఈ గ్రామీణ సేవ పథకంలో నాగర్‌కర్నూల్ హార్టికల్చర్ అధికారి లక్ష్మన్, బిజినేపల్లీ ఏఈఓ ఫరీద్, అడాప్టెడ్ విలేజ్ కన్వీనర్ డా.కె.చరణ్ తేజ, ఎన్ఎస్ఎస్ పీఓలు డా.ఈటెల సత్యనారాయణ, సాధన, ఆదర్శ రైతు రవి కుమార్ శర్మ, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు హాల్ టికెట్ల పంపిణీ



నవతెలంగాణ- తాడూరు

కేజీబీవీ పదవ తరగతి విద్యార్థులకు ఎంఈఓ భాస్కర్ రెడ్డి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు హాల్ టికెట్లను పంపించేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు సోమవారం నుండి పరీక్షలు ఉన్నందున గత సంవత్సరం మొత్తం చదివింది పరీక్ష రూపంలో తమ ప్రతిభ తెలియజేయవలసిన అవసరం ఉందని అన్నారు మంచి మార్కులతో తల్లిదండ్రులకు పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ విజయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల తనిఖీ



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని ఎర్రకుంట తండాలో ఉపాధి హామీ పథకం కింద ఫీడర్ ఛానల్ పనులను మండల అభివృద్ధి అధికారి జి.కథ లప్ప పరిశీలించారు. మాస్టర్ వెరిఫికేషన్ చేసి కూలీలకు తగు సూచనలు ఇచ్చారు. మెజర్మెంట్ ప్రకారం పనిచేసినచో రూ.272 లు పొందవచ్చని అవగాహన కల్పించారు. ఉదయం పూటనే వచ్చినచో ఎండల నుండి ఉపశమనం ఉంటుంన్నారు. ఆ తర్వాత నర్సరీని సందర్శించి క్రమం తప్పకుండా నీళ్లు పట్టి కలుపు నివారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శనిగళ్ళ వసంత, ఫీల్డ్ అసిస్టెంట్ పీర్ పాల్గొన్నారు.

భార్యను గొంతు కోసి చంపిన భర్త

కోడేరు : మండల పరిధిలోని రాజాపూర్‌లో దారుణం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. తుర్కదిన్నె గ్రామానికి చెందిన శివశంకర్(33) గత కొన్నాళ్ల క్రితం మొదటి భార్యను విడిపించుకుని రెండో భార్యగా రాజాపూర్ గ్రామానికి చెందిన భారతి(28)ని పెళ్లి చేసుకున్నాడు. అయితే కొన్నాళ్ల క్రితం నుంచి వరకట్నం కిందికి బంగారం తేవాలంటూ భార్య భారతితో గొడవ పడుతుండేవాడు. అదేవిధంగా శనివారం కూడా ఇంట్లో భార్య భారతికి, భర్త శివశంకర్‌కు బంగారం విషయంలో గొడవ జరిగింది. దీంతో కోపోద్రిక్తుడైన శివశంకర్ భార్య భారతి పై కత్తితో దాడి చేసి గొంతు కోసి చంపాడు. అనంతరం మనస్థాపానికి గురైన శివశంకర్ తుర్కదిన్నె గ్రామ సమీపంలోని ఓ రేకుల షెడ్డులో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఒక బాబు, భార్య ఆరు నెలల గర్భిణీ అని గ్రామస్తులు తెలిపారు. మొదటి భార్యకు విడాకులు కూడా ఇవ్వనట్టు సమాచారం. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది : మున్సిపల్ చైర్మన్



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని మున్సిపల్ చైర్మన్ సత్యం మండిపడ్డారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా కల్వకుర్తి పట్టణంలోని ఆలమూరు చౌరస్తాలో శనివారం కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రతిపక్ష పార్టీల నాయకులపై ఈడీ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్సీ కవితను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్, వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, సూర్య ప్రకాష్ రావు, భోజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అయోమయంలో 'జైపాల్ యాదవ్'

- బీఆర్ఎస్‌ను వీడుతారని ప్రచారం

నవతెలంగాణ-కల్వకుర్తి



ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఘోర పరాజయం పాలైన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ రాజకీయ భవిష్యత్తు అగమ్య గోచరంగా మారింది. ఆయన ప్రస్తుతం అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. గత మూడు రోజులు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీని వీడి బీజేపీలో చేరుతారనే ప్రచారం జోరుగా సాగుతుంది. ఈ విషయంలో ఆయన ఇప్పటికీ ఎలాంటి ప్రకటన చేయలేదు. రెండు రోజుల క్రితం హైదరాబాదులో ముఖ్య అనుచరులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణపై చర్చించినట్లు సమాచారం. మాజీ సీఎం కేసీఆర్ కూతురు కవిత అరెస్టు తర్వాత బీఆర్ఎస్ నాయకులలో అభద్రత భావం నెలకొన్నట్లు సమాచారం. 2014, 2018, 2023 అసెంబ్లీ ఎన్నికలలో కల్వకుర్తి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన జైపాల్ యాదవ్ 2018 అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మూడో స్థానంతో సరిపెట్టుకున్నారు. అప్పటి నుంచి నియోజకవర్గానికి సక్రమంగా రావడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ప్రస్తుతం ఆయన అయోమయంలో ఉన్న ట్లు ఆ పార్టీ కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. బీఆర్ఎస్‌లో ఉంటారా లేదంటే బీజేపీలోకి వెళ్తారా అనేది తేలాల్సి ఉంది.

కొల్లాపూర్ ప్రజల అభివృద్ధే నా లక్ష్యం : మంత్రి

నవతెలంగాణ- కొల్లాపూర్

పట్టణంలో మార్నింగ్ వాక్‌లో భాగంగా వార్డులలో పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి శనివారం రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటించారు. ఆయా వార్డులలో ఉన్న సమస్యలను తెలుసుకుని వెంటనే వాటిని పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ సిబ్బందికి మంత్రి ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని ఆర్డీవో ఆఫీస్ కార్యాలయం అవరణ చుట్టూ షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీ పరిధిలో తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే వార్డులలో పైపులైన్లు వేసిన కారణంగా అక్కడక్కడ ధ్వంసమైన సీసీ రోడ్ల నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు రూపొందించి సత్వరమే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. టీయూఎఫ్ఐడీసీ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ కింద కేటాయించిన నిధులతో గుర్తించిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. అలాగే మిగతా నిధులకు పనులు గుర్తించాలని నిర్మాణం మధ్యలో ఆగిపోయిన కళ్యాణ మండపాన్ని వెంటనే ప్రారంభించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో కొల్లాపూర్ పట్టణ కౌన్సిలర్‌లు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన ముగ్గురు కౌన్సిలర్లు..

కొల్లాపూర్ పట్టణంలోని మంత్రి జూపల్లి నివాసంలో శనివారం మంత్రి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నే జీవన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో 12వ వార్డ్ కౌన్సిలర్ పబ్బ హైమవతి ఏళ్లగౌడ్, 14వ వార్డ్ కౌన్సిలర్ చిట్టెమ్మ రవి, 18వ వార్డ్ కౌన్సిలర్ అలివెలమ్మ కర్నే వాసు కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం కొల్లాపూర్ నియోజకవర్గ ఎంపీటీసీలు కొల్లాపూర్ పట్టణ కౌన్సిలర్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 28న జరగబోయే ఉప ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నే జీవన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటమని కౌన్సిలర్‌లు ధీమా వ్యక్తం చేశారు.

ఉపాధి కూలీలకు కనీస వసతులు కల్పించాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

నవ తెలంగాణ -వంగూరు

మండల కేంద్రంలో ఉపాధి కూలీలు ఎర్రటి ఎండలో ఉపాధి పనులు నిర్వహిస్తున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి అన్నారు. శనివారం ఉపాధి కూలీలతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టెంటు, మంచినీళ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. నాలుగు, ఐదు వారాల నుండి పనులు చేస్తున్న కూడా నేటి వరకు బిల్లులు రాక ఉపాధి కూలీలు సతమతమవుతున్నారన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చిన పనిముట్లు గడ్డపార, పారా, గంపలు సప్లై చేయకుండా మీరే తెచ్చుకోవాలని కూలీలపై నెట్టేస్తున్నారు. ఉపాధి కూలీలకు 200 పని దినాలు కల్పించి రోజుకు రూ.600 పడేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రమాద బీమా ప్రమాదవశాత్తు జరగరానిది జరిగితే రూ.10లక్షలు ఎగ్జిగేసియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చంద్రకళ, పార్వతమ్మ, రేణుక, జయమ్మ, వెంకటమ్మ, పార్వతమ్మ, కలమ్మ, వజ్రమ్మ, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.





కోడేరు : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలకు జిల్లాలో కనీస వసతులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రం పరిధిలో పనిచేస్తున్న ఉపాధి కూలీల దగ్గరకు వెళ్లి ఆయన కూలీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18ఏండ్ల క్రితం వామపక్షాల మద్దతుతో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. రెండు పూటలు ఫోటోలు తీసే విధానాన్ని రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కోడేరు మండల నాయకులు ఆది భాస్కర్, నల్లవెల్లి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలు ఏర్పాట్లు పూర్తి

- 5నిమిషాల ఆలస్యమైనా అనుమతి
- డీఈఓ గోవిందరాజులు
- 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పరీక్షలు

నవతెలంగాణ-కందనూలు

పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ గోవింద రాజులు తెలిపారు. శనివారం పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లు ఆయన పరిశీలించారు. పదో తరగతి పరీక్షలకు విధించిన నిభందనల గురించి వివరించారు. జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు పూర్తి చేసిందన్నారు. ఈనెల 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పరీక్షలు జరగనుండగా జిల్లా లో 10,526 మంది విద్యార్థుల కోసం 59 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఇందుకు జిల్లాలోని ప్రభు త్వ, గురుకుల, ప్రైవేట్ 303 పాఠశాలల్లోని 10,526 మంది విద్యార్థులు హాజరవుతారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, అయితే ఫిజిక్స్, బయాలజికల్ సైన్స్ పరీక్షలు మాత్రం ఉదయం 11గంటల వరకే ఉంటాయన్నారు. అనంతరం ఎస్ఎస్‌సీ పరీక్షల నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లను వెల్లడించారు. పరీక్ష లు ప్రతిరోజు 9.30గంటలకు ప్రారంభం కానుండగా 8.30గంటల నుంచి 9.35 గంటల వరకు మాత్ర మే అనుమతిస్తాం. ఆ తర్వాత నిమిషం ఆలస్యమైనా అనుమతించేది లేదన్నారు. పరీక్ష కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5గంటల వరకు తరగతులు జరుగుతాయన్నారు. పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని, అన్ని కేంద్రా ల్లో సీసీ కెమెరాలు, ఫర్నీచర్, తాగునీరు, టాయిలెట్లు, విద్యుత్ సౌకర్యం కల్పించి ఫ్యాన్లు ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. విద్యార్థులకు ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేసేందుకు కంట్రోల్ రూమ్‌లో 24గంటల పాటు సిబ్బంది అందుబాటులో ఉంటుందని 7702775340 నంబర్‌కు ఫోన్ చేసి సమస్యలు తెలపొచ్చన్నారు. కేంద్రాల వద్ద 144సెక్షన్ అమ లు చేయడమే కాక సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయిస్తామన్నారు.



హాల్‌టికెట్లు ఇవ్వకుంటే చర్యలు..

ఎస్ఎస్‌సీ విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు, ఇతర కారణాలతో యాజమాన్యాలు హాల్ టికెట్లు ఇవ్వకపోతే చర్యలు తీసుకుంటామని డీఈఓ హెచ్చరించారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్లను www.bse.telangana.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇక ఎవరైనా మాల్ ప్రాక్టీస్‌కు పాల్ప డితే చర్యలు ఉంటాయి. ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది దీన్ని ప్రోత్సహించినట్లు తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు అనుమతి లేదు. ఎవరైనా అతిక్రమిస్తే శాశ్వతంగా ఉద్యోగాలు పోతాయని హెచ్చరించారు.

రక్తహీనత నివారణకు చిరుధాన్యాల ఆహారం

- సీడీపీఓ దమయంతి

నవతెలంగాణ-అచ్చంపేట

మహిళలు, కిషోర్ బాలికల లో రక్తహీనత నివారణకు ఖచ్చి తంగా చిరుధాన్యాల ఆహారం తీసుకోవాలని సీడీపీఓ ధమయంతి సూచించారు. శనివారం పట్టణంలోని ఇంద్రానగర్ అంగన్వాడీ సెంటర్‌లో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా ప్రీ స్కూల్ పిల్లలకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు.



బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్



నవతెలంగాణ-వంగూరు

మండల బీఆర్ఎస్ ఎంపీ టీసీ స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పార్టీలో చేరికతో మండల బీఆర్ఎస్‌కు షాక్ తగిలిం దని మండల పార్టీ అధ్యక్షులు పండిత్ రావు అన్నారు. మండలం సర్వారెడ్డిపల్లి ఎంపీటీసీ జీవన్ నాయక్ బీఆర్ఎస్, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వ్యవహార శైలి నచ్చక బీఆర్ఎస్‌కి రాజీనామా చేసి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. వీరితోపాటు మండల బీఆర్ఎస్ నాయకులు త్వరలోనే పార్టీలోకి వస్తారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రమేష్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాండురంగారెడ్డి, హరీష్‌రెడ్డి ఉన్నారు.



గృహప్రవేశానికి ఎన్‌వి ఫౌండేషన్ చైర్మన్ హాజరు

నవ తెలంగాణ- కోడేరు

మండల కేంద్రంలో నూతన గృహప్రవేశానికి కాంగ్రెస్ నాయకులు దూరెడ్డి బ్రదర్స్ సురేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి ఆహ్వాన మేరకు ఎన్వి ఫౌండేషన్ చైర్మన్ నక్క వేణుగోపాల్ యాదవ్ హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

పలు వేడుకలో ఎమ్మెల్యే



ఉప్పునుంతల : మండల పరిధిలోని అయ్యవారిపల్లిలో పార్టీ నాయకులు దెంది సుకుమార్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకలో, మర్రిపల్లిలో పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ నూతన గృహప్రవేశ వేడుకలో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మండల అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి, జడ్పీటీసీ అనంత ప్రతాపరెడ్డి, డీసీసీ జిల్లా సెక్రెటరీ జిల్లెల్ల జగత్ రెడ్డి, బల్మూర్ మండల అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

విజయవంతమైన జాతీయ లోక్ అదాలత్

కందనూలు : రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహించామని, శనివారం జిల్లాలోని అన్ని కోర్టు ప్రాంగణాలలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ద్వారా 15,100 కేసులు పరిష్కారం అయినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు తెలిపారు. కేసులను రాజీ చేసుకోవడం వలన కక్షిదారులకు ఆర్థిక వనరులు, సమయభావం, కోర్టు చుట్టూ తిరగడం లాంటి కార్యక్రమాలన్నీ తగ్గుతాయని ఇరు పక్షాలు రాజీ చేసుకోవడం వల్ల దీర్ఘకాలికంగా ఉన్న మనస్పర్థలు తగ్గుతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తులు సబిత, పి.మౌనిక, కే.మమతారెడ్డి, ఎన్.శ్రీనిధి, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

ఎంపీఓపై ఎంపీపీ దాడి

- ఫిర్యాదు చేసిన ఎంపీఓ



కోడేరు : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీఓ శ్రవణ్ కుమార్‌పై ఎంపీపీ కొండ రాధా చెప్పుతో దాడికి పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. ఈ సందర్భంగా ఎంపీఓ శ్రవణ్ కుమార్‌ను విలేకరులు వివరాలు కోరగా మధ్యాహ్నం ఎంపీపీ కొండ రాదా తన ఛాంబర్‌కు పిలిచి ఎత్తం గ్రామానికి చెందిన ఓ వర్క్ ప్రోసిడింగ్ ఫైల్‌ను క్యాన్సిల్ చేయాలంటూ మాట్లాడగా దీనికి సమాధానంగా ఎంపీఓ శ్రవణ్ కుమార్ ఆ వర్క్ ప్రోసీడింగ్ ఫైల్‌ను క్యాన్సిల్ చేయడానికి రాదంటూ సమాధానం ఇస్తుండగా అకస్మాత్తుగా చెప్పుతో తనపై రెండుసార్లు దాడికి పాల్పడిందన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

ఎంపీఓ శ్రవణ్ కుమార్‌పై ఎంపీపీ కొండా రాధా దాడికి పాల్పడడం హేయమైన చర్య అనీ పంచాయతీ సెక్రెటరీల జిల్లా ఫోరం అధ్యక్షుడు జి.రాజు డిమాండ్ చేశారు. ఎంపీపీ కొండ రాధపై చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిలు డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



వెల్దండ : మండల పరిధిలోని కొట్రా గేట్ సమీపంలో శ్రీశైలం- హైదరాబాద్ జాతీయ రహదారిపై శనివారం ఆర్టీసీ బస్సును టాటాఏసీ ట్రాలీ వాహనం ఢీకొని నూతనగంటి సంపత్(22) మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలకు వెళ్తే.. కల్వకుర్తి మండలం యంగంపల్లి గ్రామానికి చెందిన సంపత్ బొమ్మల వ్యాపారం నిమిత్తం వెల్దండ మండలం గుండాల బ్రహ్మోత్సవాలలో ఏర్పాటు చేసిన షాపు నుండి కల్వకుర్తి వైపుగా వెళ్తున్న క్రమంలో కొట్ర గేట్ సమీపంలో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సులు ఢీకొన్నాడు. దీంతో సంపత్ ఆటోలో ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న వెల్దండ ఎస్సై రవి సిబ్బందితో ఘనట స్థలానికి చేరుకొని బస్సు, టాటాఏసీ ట్రాలీ ప్రమాదంలో ఇరుక్కుపోయిన సంపత్ మృతదేహాన్ని తీసేందుకు ట్రాక్టర్ సహాయంతో కుదరకపోవడంతో జేసీబీ సహాయంతో వెలికి తీశారు. అనంతరం సంపత్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ తరలించారు. బస్సు టాటాఏసీ ట్రాలీ ప్రమాదంతో రోడ్డుకి ఇరువైపులా పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోవడంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందుల కడక్కుండా పోలీసులు ట్రాఫిక్‌ను మళ్ళించారు. మృతునికి భార్య వెంకటమ్మ ఉంది.

వాల్మీకి బోయాలకు ఫెడరేషన్ ఏర్పాటు చేయండి

- మంత్రి జూపల్లిని కోరిన కొల్లాపూర్ వాల్మికి సంఘం నాయకులు

నవతెలంగాణ-కొల్లాపూర్

రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించిన కులాల ఫెడరే షన్‌లో వాల్మికి ఫెడరేషన్ లేకపోవ డంతో కొల్లాపూర్ నియోజకవర్గ వాల్మికి సంఘం నాయకులు శనివా రం రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృ తిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావునీ వారి నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. వెంటనే స్పందించిన మంత్రి బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి ఫోన్ చేసి వారితో మాట్లాడి వాల్మికి ఫెడరేషన్‌ను కూడా జాబితాలో చేర్చాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్తానని మంత్రి అన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట-గద్వాల
ఆదివారం | మార్చి 17, 2024 | www.navatelangana.com



హరితహారం లక్ష్యాన్ని సాధించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వచ్చే రెండు సంవత్సరాలకు అనుగుణంగా హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడానికి వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాన్ని సాధించేందుకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ బీఎం.సంతోష్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాలులో ఆయన సంబంధిత శాఖల అధికారులతో హరితహారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే 2025, 2026 రెండు సంవత్సరాలకు గాను హరితహారంలో 17లక్షల 50వేల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించారు. రాబోయే జూన్, జూలై మాసాలలో వర్షాకాలంలో వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రభుత్వ ఖాళీ స్థలాలు, చెరువు కట్టలు, రోడ్ల వెంట అవెన్యూ ప్లాంటేషన్ తదితర ప్రాంతాలలో మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ఆయన సూచించారు. అవసరాలకు అనుగుణంగా నర్సరీలలో అవసరమైన మొక్కలను పెంచాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నర్సింగరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, జిల్లా ఉద్యానవన. పట్టు పరిశ్రమల శాఖ అధికారి ఎంఏ.అక్బర్, గద్వాల మున్సిపల్ కమిషనర్ శంకర్ సింగ్ పాల్గొన్నారు.

నేటి నుంచి అంబేద్కర్ దూరవిద్య తరగతులు

నవతెలంగాణ-నారాయణపేట టౌన్

డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు 4వ సెమిస్టర్ తరగతులు ఆదివారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు తరగతులు నిర్వహించబడునని సమన్వయకర్త భాస్కర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

గోడ గడియారాల పంపిణీ



నవ తెలంగాణ-నర్వ

మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, అన్న, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్ల వంశీచందర్ రెడ్డిల ఫోటోలతో కూడిన గోడ గడియారాలను శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే శ్రీహరి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పసుల నీరజ్, మండల యువజన కాంగ్రెస్ నూతన కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ బంగ్లా లక్ష్మికాంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో యువత కష్టపడి శ్రీహరి గెలుపుకు కృషి చేసిన విధంగా వంశీచందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నర్వ టౌన్ ప్రెసిడెంట్ వావిల్ల వెంకటేశ్వర్ రెడ్డి, నర్వ టౌన్ ప్రధాన కార్యదర్శి అయ్యాపు రెడ్డి, గ్రామ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల ప్రెసిడెంట్లు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యదర్శి రామన్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవ తెలంగాణ- క్రిష్ణా

మండలంలోని తంగడిగి గ్రామంలో రూ.8లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని గ్రామాలను కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పథంలో తీసుకెళ్తుందని, ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాజప్ప గౌడ, ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చెట్టే ఆనంద్, హనుమంతరాయ, నాయకులు సంతోష్ గౌడ, చిగరే సాయిబన్న, నగప్ప, తాయప్ప గ్రామస్తులు పాల్గొన్నారు.

పది పరీక్షలపై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-గట్టు

మండలం తప్పెట్లమర్సు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఈనెల 18న జరగబోయే పదో తరగతి పరీక్షలపై జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు భయపడకుండా మంచిగా రాయాలన్నారు. పరీక్షలు మనం ఎప్పుడు పాఠశాలలో రాసిన విధంగానే రాయాలని ఆమె తెలిపారు. పదో తరగతి పరీక్షల్లో మంచిగ చదివి మంచి మార్కులతో సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్, స్కూల్ హెడ్మాస్టర్ ఉపాధ్యాయులు పరశురాములు, బాసు గోపాల్, కామేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు పంపిణీ

నవతెలంగాణ-ఉట్కూర్



మండలంలోని శ్రీరాంనగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పెన్నులు కె.నారాయణ పుష్పలత దంపతులు (సామాజిక కార్య కర్త) వారి కుమారుడు గౌతమ్, కూతురు సంజన పుట్టినరోజు సందర్భంగా ఉచితంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులను అందజేశారు. విద్యార్థులు పరీక్షలో మంచి మార్కులు సాధించాలని మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అందుకోవాలన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు తిప్పన్న రవి కుమార్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా పాఠశాల విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు అందించినందుకు దంపతు లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిఒక్కరూ పాఠశాల విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు తిప్పన్న, ఉపాధ్యాయులు రవికుమార్, నర్సింలు, విద్యార్థులు పాల్గొన్నారు

వసతి గృహ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలి : కలెక్టర్

నవతెలంగాణ-నారాయణపేట టౌన్



షెడ్యూల్డ్ కులాల వసతి గృహ విద్యార్థులు పదో తరగతి పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. తన చాంబర్‌లో విద్యార్థులకు ఆశీస్సులు అందించారు.

ఈ కార్యక్రమంలో షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ అధికారి కన్యాకుమారి విద్యార్థులు పాల్గొన్నారు.

చెత్త పై పన్నును ఉపసంహరించుకోవాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి డిమాండ్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



పట్టణ సంస్కరణలలో భాగంగా మున్సిపాలిటీలో ప్రజలపై చెత్తపై పన్ను నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. ప్రజలపై భారాలను మోపుతున్న పన్నులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం ఉదయం 11గంటలకు జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు నిత్యవసరాల వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, మరోవైపు ప్రజలకు ఉపాధి లేక ఆదాయాలు తగ్గి కొనుగోలు శక్తి తగ్గుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజల ఆదాయాలను పెంచాల్సింది పోయి గోరుచుట్టుపై రోకలి పోటుల వారిపై అదనపు భారాలు మోపడం సరైనది కాదన్నారు. పట్టణ ప్రజలకు ఏ మౌళిక సదుపాయాలు కల్పించారని ప్రజలపై పన్నులు వేస్తున్నారని ప్రశ్నించారు. పట్టణంలో విపరీతంగా ఆక్రమణలు పెరిగాయని, దోమల బెడద వల్ల ప్రజలు ఆస్పత్రుల చుట్టూ తిరిగితూ తమ ఆదాయాన్ని కోల్పోతున్నారని ఇప్పటికి అనేక వార్డులలో రోడ్లు, మంచినీరు, వీధి దీపాల వంటి కనీస సౌకర్యాలు కల్పించకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచుకోవడానికి సేకరించిన చెత్తను సేంద్రీయ ఎరువుగా మార్చి ఆదాయంగా మార్చుకోవచ్చుని, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఆస్తి పన్నును వసూలు వంటి తదితర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలని, అంతేకాని ప్రజలపై భారాలను మోపి వారిని ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. పట్టణంలో అనేక మంది అక్రమార్కులు ప్రభుత్వ భూములను, 10శాతం భూమిని దర్జాగా ఆక్రమించి బహుళ అంతస్తులు నిర్మించుకుంటున్నారని వారి వైపు కన్నెత్తి కూడా చూడని అధికార యంత్రాంగం పేద ప్రజలపై మాత్రం ఏదో ఒక రూపంలో సంస్కరణల పేరుతో దోపిడికి గురి చేస్తున్నదని ధ్వజమెత్తారు. ఇప్పటికే వివిధ రకాల పన్నుల ద్వారా ప్రజలపై భారాల మోపుతున్న అధికార యంత్రాంగం మళ్లీ చెత్త పన్ను విధించి, ప్రజల నుంచి 60 నుంచి 100 రూపాయలు వసూలు చేయడం సరైనది కాదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థత విధానాల వల్ల పరిశ్రమలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు ఇప్పటికే వలసలు వెళ్తున్నారని, అటువంటి సమయంలో ఈ అదనపు పన్నులతో వారి ఆర్థిక స్థితి మరింత దిగజారే పరిస్థితి వస్తుంటదన్నారు. ప్రజలు సంఘటితమై తిరుగుబాటు చేయకపోతే వీధిదీపాలపై, రోడ్లపై, మనిషి చనిపోతే పుడ్చే స్మశాన వాటికపై కూడా పన్నులు వేస్తారన్నారు. మున్సిపల్ కౌన్సిల్ వెంటనే చెత్తపై పన్ను రద్దు చేసే విధంగా తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. చెత్తపై పన్నును ఉపసంహరించుకోకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలను కలుపుకొని విస్తృత స్థాయి ఉద్యమానికి కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ చైర్మన్ కేశవ్, మేనేజర్ ఎల్లారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ, నాయకులు వెంకటేష్, రంగన్న, రామకృష్ణ, కళ్యాణ్, వీరేష్, గోకరన్న, అశోక్, నరేష్, కృష్ణ, పరమేష్, నర్సింహా పాల్గొన్నారు.

కేసీఆర్‌ను నైతికంగా ఎదురుకోలేక దుశ్చర్యలకు పాల్పడుతున్న బీజేపీ

- ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్టు చేస్తారు
- అరెస్టు చేయమంటూ సుప్రీం కోర్టుకు మాట ఇచ్చిన తర్వాత ఇప్పుడు ఎలా అరెస్టు చేస్తారు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోలోని పాత బస్టాండ్‌లో శనివారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టుకు వెతిరేకంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమాన్ని గద్వాల పట్టణ అధ్యక్షులు తెలుగు గోవిందు నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అప్రజాస్వామికంగా ఎమ్మెల్సీ కవితను పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఈడీ అధికారులతో అక్రమ అరెస్టులు నిర్వహిస్తుందని ఈడీ అధికారులు అక్రమంగా, దౌర్జన్యంగా అరెస్టు చేసి ఢిల్లీకి తీసుకెళ్లడం అన్యాయమన్నారు. ప్రజాస్వామ్యంలో సరైన పద్ధతి కాదు ఇది వెంటనే కవితను విడుదల చేయాలని, లేకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ధర్నాలు, నిరసనలు ఎదుర్కొనాల్సి వస్తుందన్నారు. మాకు కొట్లాటలు కొత్తేమి కాదని తెలంగాణ ఉద్యమంలో ఎన్నో కొట్లాటలు చేసి తెలంగాణ సాధించుకున్నామన్నారు. అదే తరుణంలో తెలంగాణ ఆడపడుచుకి అన్యాయం జరిగితే కవిత మీద అక్రమ కేసులు పెడితే చూస్తూ సహించేది లేదన్నారు. కవితమ్మ కోసం ఎంతకైనా తెగిస్తాం కేసీఆర్‌ను ఎదుర్కొనే దమ్ము లేకే నిన్న ముందు ఈడీ తర్వాత మోడీ వచ్చి తెలంగాణను దోచుకొనికి సిద్ధపడుతున్నారు. మీ పప్పులు ఇక్కడ ఉడకవని అది గుజరాత్‌కే పరిమితమని విమర్శించారు. గుజరాత్‌కు చెందిన ఏంతో మంది నీ స్నేహితులు వేల కోట్లతో ఉడాయించిన వారిని తేవడం చేతకాని మోడీ ప్రతిపక్షలను లేకుండా చేయాలనీ చూస్తున్న నీకు న్యాయ పద్ధతిలో జవాబు చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్లు నాగిరెడ్డి, శ్రీనివాసులు, నరహరి శ్రీనివాసులు, నరహరి గౌడ్, మహేష్, కృష్ణ, శ్రీమన్నారాయణ, జమ్ములమ్మ దేవాలయ మాజీ చైర్మన్ సతీష్, మాజీ సర్పంచ్ నర్సింహా రెడ్డి, సీనియర్ నాయకులు కోటేష్, నాగులు యాదవ్, కుర్మన్న, శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ, హోటల్ హన్మంతు, ముబీన్ గద్వాల పట్టణ ఉపాధ్యక్షులు ధర్మానాయుడు, తోట రాముడు, పరశారాముడు, కమ్మరి రాము, వీరేష్, నర్సింహులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ధరూర్‌లో పోషణ్ పక్వాడ దినోత్సవం

నవతెలంగాణ-ధరూర్

ధరూర్ మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్-3లో శనివారం ఉదయం పోషణ్ పక్వాడ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోషక విలువలతో కూడిన ఆహారాన్ని వండించి చూపించారు. గర్భిణీలు, బాలింతలు రక్తహీనత రాకుండా పోషక విలువల ఆహారంపై, చిరుధాన్యాల గురించి వివరించారు. ప్రతి ఒక్క మహిళ, బాలింతలు, గర్భిణీలు పోషకాహార విలువలు తీసుకోవడం ద్వారా మంచి సమాజ నిర్మాణం జరుగుతుందని ఎంపీపీ నజీమా ఉన్నిసా బేగం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, తహసిల్దార్, సీడీపీఓ హేమలత, సూపర్వైజర్ సునీత, అంగన్వాడీ టీచర్లు రజియా, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మసీదుకు కూలర్ విరాళం



గట్టు : మండల పరిధిలోని పెంచికలపాడు గ్రామంలో ముస్లిం సోదరులకు శనివారం పెంచికలపాడు గ్రామంలో అబూబక్కర్ మజీద్‌కు మాజీ సర్పంచ షేక్షవాలి కుమారుడు హాలింపాషా మజీద్‌కు కూలర్‌ను అందజేశారు. హాలింపాషా మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ పండుగ సందర్భంగా ఉపవాస దీక్షలు చేస్తూ నమాజ్ చేస్తున్న భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని మజీద్‌కు కూలర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో అహమ్మద్, రహిమాలి, నూర్ పాషా, అమీర్ పాషా, శామీర్ ఉన్నారు.

రాజీమార్గం ద్వారా సత్వర న్యాయం

- లోక్ అదాలత్‌లో జడ్జీలు

నవ తెలంగాణ - అలంపూర్

వ్యక్తుల మధ్య తలెత్తిన తగదాల్లో రాజీ పడడం ద్వారా బాధితులకు సత్వర న్యాయం అందుతుందని జిల్లా జడ్జీ, లోక్ అదాలత్ చైర్మన్ కుష, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, లోక్ అదాలత్ సెక్రటరీ గంట కవిత అన్నారు. శనివారం అలంపూర్ జూనియర్ సివిల్ కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జిలు మాట్లాడుతూ వ్యక్తుల మధ్య తగాదాలు తలెత్తినప్పుడు ఇరువురు రాజీ పడడం వల్ల ఇద్దరు వ్యక్తులు గెలిచినట్లేనన్నారు. లోక్ అదాలత్ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత న్యాయ సేవలు అందుతాయని, ఈ అవకాశాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని, ఎవరికి ఎవరు శాశ్వత శత్రువులు కాదని, తగాదాలను పరిష్కరించుకోవడం వల్ల శాశ్వత మిత్రులుగా ఉండిపోవచ్చన్నారు. ఈ లోక్ అదాలత్‌లో భాగంగా నిర్వహించిన సభలో ఒక కేసులో తల్లి కొడుకు, మరో కేసులో తండ్రి కొడుకు, భూ తగాదాలకు సంబంధించిన కేసులో ఇద్దరు వ్యక్తులు రాజీ పడ్డారు.



మొత్తం 1647 కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించారు. ఇందుకుగాను అపరాధ రుసుముగా రూ.6లక్షల 40వేల 990 కోర్టుకు సమ కూరినట్లు లోక్ అదాలత్ ఇన్చార్జి సాయితేజ తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసి క్యూటర్ కార్తీక్ రాజ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, న్యాయవాదులు కె.వి.తిమ్మారెడ్డి, వెంకటేష్, గజేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మప్ప కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి

- సీఐటీయూ మండల కార్యదర్శి జోషి

నవతెలంగాణ- నారాయణపేట టౌన్

గ్రామపంచాయతీ పరిశుద్ధ కార్మికుడు లక్ష్మప్ప కుటుంబాన్ని అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని సీఐటీయూ మండల కార్యదర్శి జోషి అన్నారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కానుకుర్తి గ్రామంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికున్నిగా విధులు నిర్వహిస్తున్న గుడి సాయి లక్ష్మప్ప అకస్మాత్తుగా శుక్రవారం గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న సీఐటీయూ మండల కార్యదర్శి జోషి, నాయకులు భౌతికకాయనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా జోషి మాట్లాడుతూ ప్రభుత్వం నెల నెలా జీతాలు చెల్లించకపోవడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితులు భారమై మనోవేదనకు గురై గుండె పోటుతో మరణించినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ పారిశుద్ధ్ కార్మికులకు దాదాపు 5నెలల నుండి జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని కోరారు. జీతాలు రాక కుటుంబ ఆర్థిక పరిస్థితులు దిగజారిపోయి గ్రామ వర్కర్లు గుండె పోటుతో మరణిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంబడే గ్రామ పంచాయతీ వర్కర్లకు కనీస వేతనం అమలు చేసి వారికి ప్రతి నెల జీతాలు ఇచ్చేటట్లు ప్రయత్నం చేయాలని కోరారు. ఆర్థిక సహాయం కింద రూ.20లక్షలు ఇవ్వాలని వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అనంతరం ఎంపీడీవో, ఎంపీవోకు సమాచారం ఇవ్వగా దహన సంస్కారాల నిమిత్తం ఖర్చులకు రూ.10వేలు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి కార్మికులు శ్రీనివాస్, ఇమాన్, శరణప్ప, సాయప్ప, బాబు, ఉషనప్ప, అంబు, తదితరులు పాల్గొన్నారు.



పది పరీక్షకు ఏర్పాట్లు పూర్తి



నవ తెలంగాణ-ఉట్కూర్

సోమవారం నుండి ప్రారంభం కాబోతున్న పదవ తరగతి పరీక్షలకు ఉట్కూర్ మండలంలో అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని మండల విద్యాధికారి వెంకటయ్య అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పరీక్ష కేంద్రాలను పరిశీలించి పాఠశాల ప్రధానోపాధ్యాయులుకు తగిన సలహాలు ఇచ్చారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించాలని వేసవి దృష్ట్యా విద్యార్థులకు మంచినీటి వసతులు కల్పించాలని ఎక్కడ ఎటువంటి పొరపాట్లు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొని పకడ్బందీగా నిర్వహించేందుకు సహాయత్తం కావాలన్నారు. ఇప్పటికే పరీక్ష కేంద్రాలకు కేటాయించబడిన ఇన్విజిలేటర్‌కు సమాచారం అందించాలన్నారు. ఎవరు కూడా పరీక్ష కేంద్రాలకు ఫోన్ తీసుకురాకూడదన్నారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటయ్య, మండల నోడల్ అధికారి సురేష్, చీఫ్ సూపరింటెండెంట్ రఘువీర్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ దత్తు రావు తదితులున్నారు.

గట్టు : ఈనెల 18 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షల నిమిత్తం ఏర్పాట్లను గురుకుల పాఠశాలలో పర్యవేక్షిస్తున్నా మండల విద్యాధికారి కొండారెడ్డి పరిశీలించారు. గట్టులోని గురుకుల పాఠశాలలో 210 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గట్టులో 125 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాచర్ల పరీక్షా కేంద్రంలో 120 మంది విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష కేంద్రాలు కేటాయించబడినవని మండల విద్యాధికారి కొండారెడ్డి తెలిపారు. గురుకుల పాఠశాలలో పరీక్ష కేంద్ర పర్యవేక్షకులు ఎంఆర్.శేష్ ఫణి శర్మ, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ ఆర్.శివ శంకర్ రెడ్డి ఏర్పాటు పూర్తి చేశారు.



ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలతో పాటు విద్యార్థుల కష్టాలు కూడా తెలుసుకోవాలి

- స్వేరో సర్కిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇబ్రహీంబాద్ లక్ష్మణ్

నవతెలంగాణ-ధన్వాడ

రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి, వారికి సంబంధించిన సమస్యలపై చర్చించడం శుభపరిణామం. అలాగే పాఠశాలల్లో, కళాశాలల్లో, యూనివర్సిటీలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా విద్యార్థి సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి,విద్యార్థులు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని స్వేరో సర్కిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇబ్రహీంబాద్ లక్ష్మణ్ అన్నారు. పాఠశాలల్లో, కళాశాలల్లో సమస్యలు శివతాండవం చేస్తున్నాయి. మౌళిక వసతులు లేక, సరిపడు బోధన సిబ్బంది లేక అరకొర చదువులు సాగుతున్నాయి.వాటిపై ప్రభుత్వం దృష్టి సారించి, నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్మణ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల స్థాయిలో కళాశాల స్థాయిలో యూనివర్సిటీ స్థాయిలో ప్రాథమిక విద్య మొదలుకొని ఉన్నత విద్య వరకు రకరకాల సమస్యలు వెంటాడుతున్నాయి. వాటన్నింటినీ పరిష్కరించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గం చూపాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నది. కావునా విద్యార్థి సంఘాలతో, విద్యార్థులు, తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం అడుగులు వేయాలని లక్ష్మణ్ కోరారు.

